తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
29 అక్టోబర్ 2025
పేజీలు : 8



# మాజీ మంత్రి హరీష్‌రావును పరామర్శించిన మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్..

**గోదావరిఖని, జనంసాక్షి :** మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్‌రావు తండ్రి సత్య నారాయణరావు అనారోగ్యంతో హైదరాబాద్ కోకపేటలోని నివాసంలో మృతి చెందారు. ఆయన పార్థివ దేహానికి రామ గుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ నివాళులర్పించారు. హరీష్‌రావు కు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సత్యనారాయణరావు ఆత్మకు శాంతి చేకూరాలని,భగవంతుడు ఆయన కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని చందర్ కోరారు.





# పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

**రామగిరి, జనంసాక్షి :** రామగిరి మండలంలోని చందనాపూర్ జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాల 2002-2003 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో కలుసుకున్నారు.సుదీర్ఘంగా 22 సంవత్సరాల తర్వాత ఆధ్యాత్మిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఉపాధ్యాయుల సమక్షంలో పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఉపాధ్యాయులతో అనుబంధాన్ని పంచుకున్నారు. భర్తను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తోటి విద్యార్థి తోకల స్వప్నకు రూ.25వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విఠల్‌రావు, వేణుగోపాల్‌రెడ్డి, దామోదర్, నబీసాహెబ్, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# 'కృష్ణవేణి' విద్యార్థులకు ఓపెన్‌హౌస్ కార్యక్రమం..

**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు విద్యార్థు లకు (ఓపెన్‌హౌస్) ఆత్మరక్షణ, మాదకద్రవ్యాలు, షీ- టీంపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి స్కూల్ విద్యార్థులకు



ఓపెన్‌హౌస్ చేపట్టారు.ఈ సందర్భంగా విద్యార్థిని.. విద్యార్థులు గోదావరిఖనిలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తిలకించారు.పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్, షీ-టీం, సైబర్ నేరాలు, రికార్డ్ షీట్స్ ప్రాముఖ్యతను వివరించారు.ఈ అవగాహన సదస్సులో పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా విద్యార్థులకు తెలియజేయడం జరిగిందన్నారు.అంతేకాకుండా నేటి విద్యార్థులే రేపటి దేశ రక్షకులుగా ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ పోలీస్ వాళ్ల సహకారంతో విద్యార్థులు పాల్గొన్నారు.షీ-టీం తదితర అంశాలను పిల్లలు ఆసక్తికరంగా విన్నారు. ఈ అవగాహన సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,టీచర్లు పాల్గొన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించాలనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు.

# 4న కార్గో పార్సిల్ వస్తువులకు వేలం..

**గోదావరిఖని, జనంసాక్షి :** గోదావరిఖని, పెద్దపల్లి బస్టాండ్‌లలో కార్గో పార్సిల్..కొరియర్ సర్వీసెస్ కౌంటర్‌లకు చేరి డెలివరీ కాని వినియోగదారుల వస్తువులకు నవంబర్ 4న (మంగళవారం) వేలం నిర్వహిస్తున్నట్టు కరీంనగర్ జోన్ లాజిస్టిక్ మేనేజర్ వెంకటనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వేలంలో ఎలక్ట్రిక్ వస్తువులు, ఐరన్,ఇండస్ట్రియల్ స్పేర్‌పార్ట్‌లు,స్టేషనరీ అండ్ జనరల్ ఐటమ్స్ ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. పార్సిల్ విలువ 50శాతం మేరకు తగ్గించి వేలం వేయడం జరుగుతుందని అయన తెలిపారు. మొత్తం 60 ఉత్పత్తులను గోదావరిఖని డిపో ఆవరణలో మధ్యాహ్నం 3 గంటలకు వేలం పాట నిర్వహించనున్నామని అయన తెలిపారు.కాగా ఈ వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి వున్నవారు వెంటనే ఈ కింద ఇచ్చిన 9154298557, 9949407275, 9154 298559, 9154298581 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని అయన కోరారు.

# ఉచిత కంటి శస్త్ర చికిత్సలు..

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు మంగళవారం నిర్వహించారు. కంటి ఆపరేషన్ అవసరం



ఉన్నవారికి షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు.ఆపరేషన్ అనంతరం గోదావరిఖనికి తీసుకువస్తారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప, ఉపాధ్యక్షులు పోకల ఆంజనేయులు, సెక్రటరీ ముడతనపల్లి సారయ్య, ట్రెజరర్ రాజేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జోన్ చైర్మన్ కజాంపురం రాజేందర్ మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా పారిశ్రామిక ప్రాంతంలోని పేదలకు రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్సలు నిర్వహిస్తున్నామన్నారు.నిరుపేద కుటుంబాల మహిళలు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని కోరారు.అలాగే వారంలో రెండు రోజులు లయన్స్ భవన్లో ఉచిత కంటి పరీక్షలతో పాటు షుగర్ పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామని, అంతేకాకుండా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని, సామాజిక సేవలో జిల్లాలోని రామగుండం లయన్స్ క్లబ్ పనిచేస్తుందని ఈ ప్రాంత పేద ప్రజలు ఇలాంటి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని రాజేందర్ సూచించారు.ఈ కార్యక్రమంలో రేకుర్తి ఆసుపత్రి వైద్యులతో పాటు సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు బంక రామస్వామి, తిలక్‌చక్రవర్తి, ఆకుతోట రంగమ్మ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులను భయాందోళనకు గురిచేస్తున్న వ్యాధి సోకిన కుక్క..

## ఆలయం వద్ద నుండి వేరే చోటికి కుక్కను తరలించాలంటూన్న భక్తులు..

## గత కొన్ని రోజులుగా ఇక్కడే ఉంటున్న పట్టించుకోని అధికారులు..



**చిగురుమామిడి అక్టోబర్ 28 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ శివారులో ఉన్న పోచమ్మ తల్లి ఆలయం వద్ద వ్యాధి సోకిన కుక్క భక్తులను భయాందోళనకు గురిచేస్తుంది.సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు నిత్యం ఎంతోమంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి ఇక్కడికి వస్తుంటారు.వచ్చిన భక్తులు పోచమ్మ తల్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి అక్కడే వంట వరకు చేసుకొని వెళుతుంటారు.అయితే అక్కడ ఈ వింత వ్యాధి సోకిన ఈ చిత్రంలో కనబడే కుక్క అక్కడికి వచ్చిన భక్తుల చుట్టూ తిరుగుతూ భయాందోళన కలిగిస్తుంది.ప్రమాదవశాత్తు ఎవరినైనా కరిస్తే పరిస్థితి మరి దారుణంగా ఉంటుందని,అది అక్కడే ఆలయం ముందు నిత్యం పడుకోవడంతో ఆ వ్యాధి పిల్లలకు సోకే ప్రమాదం ఉందని వెంటనే అక్కడి నుండి ఆ కుక్కను వేరే చోటికి తరలించాలని ప్రజలు,భక్తులు,రైతులు అధికారులను కోరుతున్నారు. గత కొన్ని రోజులుగా ఈ కుక్క ఇక్కడే ఉంటున్న గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎవరు ఆ కుక్కను ఇక్కడి నుండి తీసుకు వెళ్ళటం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఎలాంటి ప్రమాదం జరగకముందే ఆ కుక్కను అక్కడ నుండి తరలించాలని పలువురు కోరుతున్నారు.

# అవినీతి అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

## లంచాలు తీసుకునే అధికారులకు తగిన ప్రభుత్వం గుణపాఠం చెప్పాలి

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి



**ముత్తారం అక్టోబర్ 28(జనంసాక్షి )**ముత్తారం ఏసీబీ అధికారులకు చిక్కిన అవినీతి అధికా రులపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వల్లే అధికారులు రైతుల నుండి లంచాలు వసూలు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఆరోపించారు.మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రోజుకో అధికారి ప్రజలను రైతులను పిడిస్తూ లంచాలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడుతు కోర్టుకు వెళ్తూ యధావిధిగా విధులు నిర్వహిస్తున్నారని వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వల్లే అవినీతి అధికారులు దర్జాగా రైతుల నుండి లంచాలు వసూలు చేస్తూ ప్రభుత్వ నుండి వచ్చే జీతభత్యాలను పొందుతున్నారని అన్నారు.అవినీతికి పాల్పడ్డ అధికారులను ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగిస్తూ వారి కుటుంబీకులకు అనగా వారి సంతానానికి ప్రభుత్వపరంగా వర్తించే ఎలాంటి సంక్షేమ పథకాలు ఉద్యోగా అవకాశాలు లేకుండా చట్ట సవరణ చేయాలని ఆయన సూచించారు రెవెన్యూ అధికారులతో పాటు ఇతర శాఖల ప్రభుత్వాధికారులు ప్రజల రైతులను పిడుస్తూ లంచాలు తీసుకునే వారికి ఇదొక గుణపాఠం అవుతుందని ఆయన పేర్కొన్నారు

# డిగ్రీ కళాశాలలో ఆన్లైన్లో కామర్స్ వేబినార్



**గంభీరావుపేట అక్టోబర్ 28 ( జనం సాక్షి )** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రోజు ఎన్ఎస్ డిఎల్ సౌజన్యంతో, కామర్స్ డిపార్ట్మెంట్ విభాగ అధ్యాపకులు మనోహర్, మహేష్, జగన్నాథం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. విజయలక్ష్మి అధ్యక్షతన, ను ఆన్లైన్లో ముఖ్యవక్తులుగా రీతు బాల మేడం వివరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, సెబి మరియు డి మార్ట్ లో ఎకౌంటు, సోషల్ మీడియాలో జరుగుతున్నటువంటి మోసాలు, షేర్ మార్కెట్ పై అవగాహన, మరియు ఇన్వెస్ట్మెంట్ గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం. ప్రభాకర్ , అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బ్రిడ్జికి ప్రమాదం పోంచి ఉంది



**ముస్తాబాద్ అక్టోబర్ 28( జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామ శివారులో బ్రిడ్జి పిల్లలకు ప్రమాదం పోంచి ఉందని. బిజెపి మండల అధ్యక్షులు సౌలు క్రాంతి కుమార్ స్థానిక తహసిల్దార్ రామచంద్రంకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రిడ్జికి 100 నుండి 200 మీటర్ల వరకు ఇసుక తీయాలని ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి కూలిపోయే విధంగా బ్రిడ్జి పిల్లల్లా వద్ద ప్రమాదకరంగా తీసుకొని తోడి స్తున్నారు. రోజుకు వందలాది డాక్టర్లు ఇసుక తరలిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరు మీద పురుగు జిల్లాలకు ఇసుక తరలిస్తున్న దృశ్యం చూసి చూడనట్టు వివరిస్తున్న ప్రభుత్వ యంత్రాంగం. ఇటు చెక్ డ్యామ్. అటు బ్రిడ్జి బిర్జి దగ్గరలోనే ఇసుక తీయడం వలన జరగరాని సంఘటన జరిగితే దానికి ఎవరు బాధ్యులు తుర్కపల్లి మాజీ సర్పంచ్ కాశోల పద్మ దుర్గ ప్రసాద్, ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు. వెంటనే బ్రిడ్జికి 200 మీటర్ల దూరాన ఇసుక తీయాలని అధికారులను కోరుతున్నారు.

# అకస్మాత్తుగా ఇండ్లపై పడిపోయిన కరెంట్ వైర్



**ముస్తాబాద్ అక్టోబర్ 28 (జనం సాక్షి)**అకస్మత్తుగా కరెంట్ వైర్ తెగి ఇండ్లపై పడిపోవడంతో పెను ప్రమాదం తప్పిన ఘటన ముస్తాబాద్ లో చోటుచేసుకుంది. బాధితులు వివరాల ప్రకారం.ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామీనికి చెందిన కర్రోళ్ల రేణుక, మౌనిక ల ఇండ్లపై నుండి 11 కె.వి కరెంట్ వైర్ లైన్ ఉండగా దీని వలన ఏప్పకటికైనా ప్రమాదం ఉందని ఎన్నో సార్లు అధికారులకు విన్నవించుకున్నాం. మంగళవారం 11 కేవి కరెంట్ లైన్ ఇండ్లపై పడిపోయింది.ఇంట్లో టీవీ చూస్తున్న కర్రోళ్ల రేణుక, మౌనికలు బైటకు రాకపోవడం తో పెను ప్రమాదం తప్పిందని తెలిపారు.ఏప్పటికైనా ఈ వైర్ లైన్ వల్ల ప్రమాదం పొంచి ఉందని అధికారులకు ఎన్నోసార్లు విన్నవించుకున్న పట్టించుకో వడంలేదని, పోయే ప్రమాదం ఉందని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ వైర్లను తొలగించాలని లో ఇంటి యజ మానులు విన్నవించుకుంటున్నారు.

# ఉపాధ్యాయుల దృష్టిని మరల్చడానికే ప్రభుత్వం ఈ - తనిఖీ డ్యూటీలు



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 28,(జనం సాక్షి)** టిపిటిఎఫ్ ఇబ్రహీంపట్నం మండల కార్యవర్గం సమావేశం అయింది. డిఏలు వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ధకూరి రవి మాట్లాడుతూ ప్రభుత్వం పిఆర్సి డి ఏ లు ఇవ్వకుండా వాటిని గురించి ఆలోచించే చర్చించే అవకాశం ఉపాధ్యాయ ఉద్యోగులకు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరు నెలల్లోనే పిఆర్ ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ పిఆర్సి రిపోర్టు తెప్పించుకోలేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పడే నాటికి పెండింగ్లో ఉన్న మూడు డీఏలు 15 రోజుల్లో ఇస్తామని, ఎన్నికల మ్యానుఫెస్టోలో హామీ ఇచ్చి తుంగలో తొక్కిందని, ఇప్పుడు మరల ఐదు డిఏలు ఇవ్వాల్సి ఉండగా వారిని గురించి పట్టించుకోవడం లేదని, ఉపాధ్యాయులకు తనిఖీ బృందాల డ్యూటీని కేటాయిస్తుందని, విషయాల గురించి ఏ సంఘ నాయకుడు కూడా మాట్లాడడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే పిఆర్సి డీఏలు ప్రకటించి, విడుదల చేయాలని, హెల్త్ పాలసీని ప్రకటించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సత్య స్వామి, ఉపాధ్యక్షులు భూక్య రాజేందర్, కే గౌతమి, కార్యదర్శులు పవన్, కళ్యాణ్, శంకర్, మౌనిక, హర్ష శ్రీ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శ



**ముత్తారం అక్టోబర్ 28(జనంసాక్షి)** ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మండల రాజమల్లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులు కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మంగళవారం పరామర్శించారు.అనంతరం మృతిని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాండ్ర మల్లేష్,లక్కం ప్రభాకర్,మండల రవీందర్,మూగ రవీందర్,తోడేటి శశి కుమార్,దామ మదన్,నాంసాని సదయ్య, ఆకోజ్ అశోక్, బందెల మల్లయ్య,చొప్పరి రాజాలు, చొప్పరి రోషాలు,మారుపాక మధుకర్,మండల రాజేందర్,బొజ్జ మహేష్,,దొంగల కుమార్,యూత్ నాయకులు సాదా స్వామి తోపాటు తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహ నిరోధక చట్టం పై శిక్షణ



**కమ్మర్పల్లి28అక్టోబర్(జనంసాక్షి)**బాల్య వివాహ నిరోధక చట్టం పై గ్రామ,మండల స్థాయి అధికారులకు మంగళవారం రోజున కమ్మర్పల్లి ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ జ్ఞానేశ్వరి,ఎంపీడీవో చింత శ్రీనివాస్,మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ప్రభుత్వం 2006లో బాల్యవివాహాలు నిషేధిస్తూ చట్టాన్ని తీసుకువచ్చారు.ఈ చట్టం ప్రకారం బాలుడికి 21 సంవత్సరాలు బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలని సూచించారు.అలాకాకుండా బాల్య వివాహాలు చేయలని ఎవరైనా ప్రయత్నిస్తే వారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల వరకు జరిమానా లేదా రెండు శిక్షలు కలిపి విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు.కావున ప్రజలు ఎవరు కూడా బాల్యవాహాలు ప్రోత్సహించవద్దని గ్రామాలలో బాల్య వివాహాలు జరుగుతున్నట్టు తెలిసినచో వెంటనే గ్రామస్థాయి అధికారులకు తెలుపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎర్గట్ల ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీఓ చరణ్ కుమార్, చైతన్య కుమార్,అంగన్వాడి మండల సూపర్వైజర్ గంగ హంస,సరస్వతి చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ బిగ్ సింగ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కామారెడ్డి పట్టణ ఎస్టి మోర్చా కార్యవర్గ ఎన్నిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (జనం సాక్షి)**కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో మంగళవారం కామారెడ్డి పట్టణ బీజేపీ ఎస్టి మోర్చా నూతన కార్యవర్గాన్ని బీజేపీ ఎస్ టి మోర్చా పట్టణ అధ్యక్షుడు వినోద్,ను ప్రకటించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా: కె.రాములు, కె.ప్రవీణ్, కె.ప్రశాంత్,రాథోడ్ అనిల్, బి.నవీన్.ప్రధాన కార్యదర్శులుగా: కె.నవీన్. కార్యదర్శిలుగా: బి.రవి, లను నియమిస్తున్నట్టు తెలియజేశారు.పట్టణ బీజేపీ ఎస్ టి మోర్చా నూతన కార్యవర్గాన్ని బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేస్తూ పార్టీ పటిష్టతకు అందరం కలిసి ముందుకు సాగాలని అన్నారు.

# వడ్ల కుప్పలకు కేసిఆర్ చీరలే రక్షణ



**ముస్తాబాద్ అక్టోబర్ 28 ( జనం సాక్షి)**తుఫాన్ వర్షాల వల్ల రైతులు ఆందోళన చెందుతూ వడ్లు కొనుగోలు చేయడానికి కళ్ళంలో వడ్లు వారబొయ్యడానికి . సరిపడా తాడిపత్రిలు లేక కెసిఆర్ చీరలు కుప్ప లపై కెసిఆర్ చీరలు రక్షణగా వేయడం జరిగింది. ప్రభుత్వం రైతులకు తాడిపత్రిలో అందించలేక పోయింది. చేతికి వచ్చిన పంట నేలపాలు కావడంతో ఆందోళన చెందుతున్న రైతులు వెంటనే ప్రతి కొనుగోలు కేంద్రానికి తాడిపత్రిలో అందించాలని రైతులు కోరుతున్నారు

## ఎమ్మార్పీఎస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**రుద్రంగి అక్టోబర్ 28 ( జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ మండల శాఖల ఆధ్వర్యంలో సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దయ్యాల నారాయణ మాట్లాడుతూ... మాన్యశ్రీ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నవంబర్ ఒకటి నాడు సుప్రీంకోర్టు న్యాయ మూర్తి సిజెఐ ఘవాయిపై దాడి కి నిరసనగా హైదరాబాద్ లో భారీ నిరసన కార్యక్రమం కలదని ఈ ర్యాలీలో మన మండల కేంద్రం నుండి కులాలకు అతీతంగా మేధావులందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ కార్యదర్శి కట్కూరి దాసు, మల్యాల లింగయ్య, నేదురి సునీల్, అల్లూరి లచ్చి రెడ్డి,దయ్యాల పెద్దలు, నెవురి నాగేష్, బోయిని చంద్రయ్య, తర్రే సుదర్శన్, గడ్డం మహేందర్, ఆర్మూర్ నర్సయ్య, కోల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి)** : తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన కొప్పుల శ్రీనివాస్ కి 2.50 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. శ్రీనివాస్ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2.50 లక్షలు మంజూరు చేయిం చారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు మంగ ళవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### కోల్ ఇండియాలో సత్తా చాటాలి

### ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య



**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 28 (జనంసాక్షి) :** సింగరేణి క్రీడాకారులకు క్రీడల వల్ల మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని ఏరియా జీఎం బండి వెంకటయ్య సూచించారు. మంగళవారం అబ్దుల్ క్రీడా మైదానంలో కబడ్డీ, బాల్ బాడ్మింటన్ పోటీలను ప్రారంభించి వివిధ ఏరియాల నుండి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకుని మాట్లాడారు. సింగరేణి కంపెనీలోనే కాకుండా కోలిండియాలో తమ సత్తాను చాటాలని ఆయన కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసనికి మాత్రమే కాకుండా ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుందన్నారు. కంపెనీ స్థాయి పోటీలను ఆర్జీ-2 ఏరియాలో నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గెలుపు ఓటములను సహజంగా తీసుకోవాలన్నారు. కోలిండియా పోటీల్లో పాల్గొనేందుకు జట్టును ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఏరియా అధికార ప్రతినిధి పీ. అరవింద్ రావు అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ నాయకులు జిగురు రవీందర్, ఓసీపీ-3 ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, ఏరియా రక్షణాధికారి సంతోష్, డీజీఎం (ఐఈడీ) చంద్రశేఖర్, డీజీఎం (వర్క్‌షాప్) ఎర్రం వెంకటరాంరెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్, ఏరియా క్రీడీల హనరరీ సెక్రెటరీ ఎస్. సాధన్, క్రీడల సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## లేడిస్ రెస్ట్‌హాల్ ఏర్పాటు చేయడం హర్షనీయం



**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 28 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయంలో మహిళా ఉద్యోగుల సౌకర్యార్థం క్రేచ్, లేడీస్ రెస్ట్ హాల్ ఏర్పాటు చేయడంపై మహిళా ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం జీఎం ఆఫీసులో పని చేస్తున్న మహిళ ఉద్యోగులు, వివిధ డిపార్ట్మెంట్ సెక్రటరీలందరూ కలిసి జీఎం బండి వెంకటయ్యను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ...కార్మికుల శ్రేయస్సు, సంక్షేమం కోసం కంపెనీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్స్ శిరీష, హిమవర్ష, అశ్వినీ, జీఎం పీఏ కృష్ణమూర్తి, జీఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ చిట్టంపల్లి మహేందర్, లేడీస్ రిప్రజెంటివ్ దివ్య, మేకల లక్ష్మీ, శ్రీలక్ష్మీ, సిరిచందన, మౌనిక, మెహరాజ్, శ్యామల, మాధవి, సమీర, ప్రియాంక, ఆముదాల కావ్య, జయ, స్వాతి, భాగ్యలక్ష్మీ, జమున, హరిక, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియులో చేరిన పలు విభాగాల మున్సిపల్ కార్మికులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (జనం సాక్షి)**వాటర్ వర్క్స్ విభాగంలో పనిచేస్తున్న వాటర్ మెన్స్, ఎలక్ట్రిషన్స్, మరియు సంపుల వద్ద పనిచేసే లీకేజ్ మోటార్ టీం, అందరు కలిసి సిఐటియు లో చంద్రశేఖర్, కందరపు రాజనర్సు.. ఆధ్వర్యంలో 140 మంది మంగళవారం సిఐటియులో చేరడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ వాటర్ సప్లై కమిటీ వేయడం జరిగింది. ఇట్టి కమిటీకి గౌరవాధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షుడిగా అయాజ్, ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్.వర్కింగ్ ప్రెసిడెంట్ కందరపు రాజనర్సు. ఉపాధ్యక్షులు కాత్రియాల ప్రభు, వై రాజు, కే సాయి, భూలక్ష్మి, కోశాధికారి నాగరాజు, సహాయ కార్యదర్శి ముధం కృష్ణ, నర్సింలు, ఆర్గనైజేషన్ సెక్రటరీ అజయ్, అబ్బాస్, సలహాదారులు అన్నపల్లి శ్రీనివాస్, ఖలీముద్దీన్, ఇస్మాయిల్, మహేష్, ధర్మసేన రవీందర్, శంకర్, కార్యవర్గ సభ్యులు భాస్కర్, మహమూద్, ఎల్లవ్వ, సుజాత, సంజీవ్, నవీన్, చరణ్, సంగారెడ్డి, కే లింగం, బాల్ నర్సు, రాములు, అన్వర్, బాలయ్య, సత్యం, వై రాజు, బాపిరాజు, దేవేందర్, ఏ శంకర్, టి నర్సింలు, బాలరాజ్, ఎం సత్యం, వై నర్సింలు, కే శ్రీనివాస్, ఎస్ కే కలీం, బాల్రాజ్, అంజద్, పిట్ల శీను, ఇకమికి కార్మికుల హక్కుల కోసం పని చేయాలనీ వారు సూచించినరు ఈ కార్యక్రంలో ఎం డి మహిబబు అలీ, జిల్ల కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలని ఆకస్మికంగా తనిఖీ చేసిన నోడల్ అధికారి



**ముత్తారం అక్టోబర్ 28(జనంసాక్షి)** ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం పెద్దపెల్లి జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి కల్పన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కళాశాలలోని విద్యార్థు లహాజర్ పట్టిక తోపాటు గతంలో నిర్వహించిన పరీక్షల వివరాల ఫలితాలను సాధించి మీ తల్లిదండ్రులకు మీ ఊరికి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అలాగే రాబోయే వార్షిక పరీక్షలకు అందరూ సన్నద్ధమై ఉండాలని ఇష్టపడి కష్టపడాలని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. సమయాన్ని ఏమాత్రం వృధా చేయకుండా ప్రతి నిమిషం సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తోపాటు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## హరీష్ రావుకి పితృవియోగం..సంతాపం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు




**మంథని, (జనంసాక్షి) :** మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కి పితృ వియోగం కలిగిన వార్త పట్ల మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణంపై మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు. ఈ దుఃఖ సమయంలో హరీష్ రావుకి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆత్మకుశాంతిచేకూరాలనిఆభగవంతుడిని ప్రార్థించారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కరపత్ర ఆవిష్కరణ

**జమ్మికుంట, అక్టోబర్ 28 (జనం సాక్షి):**జమ్మికుంట పట్టణంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ఆవరణలో శ్రీ గోవిందాంబ సమేత శ్రీ మద్విరాట్ శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మంత్రశిలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కరపత్రికను మంగళవారం విశ్వబ్రాహ్మణ కులస్తులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆకార రమేష్,విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ జగత్ మహా మునీశ్వర స్వామి ఆలయ పీఠాధిపతులు శ్రీ బసవత్తుల రాజమౌళీశ్వర స్వామి వారి పర్యవేక్షణలో నవంబర్ 8వ తేదీ నుంచి 10 పదవ తేదీ వరకు వైభవంగా స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎనిమిదో తేదీ నుండి పదవ తేదీ వరకు జరిగే స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణులు ఉప్పుల కై రోజు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు



**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 28, (జనం సాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్‌పూర్ గ్రామంలో కెజిబివి పాఠశాలలో మంగళవారం మండల వైద్యాధికారి డాక్టర్ సారియా అంజుం విద్యార్థులకు వైద్య పరీక్షలు తమ సిబ్బందితో కలిసి నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగు మందులను అందించారు. అల్మాస్ పూర్ గ్రామములో 220 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. దుమాల గ్రామములో ఏకలవ్వ విద్యాలయమునందు 442 విద్యార్థులను పరీక్షంచడం జరిగిందని, విద్యార్థులకు తగిన మందులు ఇవ్వడం జరిగిందని వైద్యధికారి సారియా అంజుం తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా ఏదుల్లా ప్రవీణ్ ఎన్నిక



**సుల్తానాబాద్,అక్టోబర్ 28(జనంసాక్షి) :** మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన ఎదుళ్ల ప్రవీణ్ను ఎమ్మార్పీఎస్ సుల్తానాబాద్ మండల అధ్యక్షునిగా నియామకం చేసినట్లు జిల్లా ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు తెలిపారు. ఎం ఎస్ పి మండల కన్వీనర్ గా భూపతిపూర్ గ్రామానికి చెందిన కనకం శంకర్, కోకన్వీనర్ గా భూపతిపూర్ గ్రామానికి చెందిన అడ్లురి గంగారామును నియమించారు. వీరిని ఎన్నిక చేసినట్లు జిల్లా ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు, కో ఇంచార్జ్ ఏక్ శంకర్, సుల్తానాబాద్ మండల ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ దశరథం,ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## వైకుంఠధామంలో విద్యుత్ దీపాలు బిగింపు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని వైకుంఠ ధామంలో విద్యుత్ దీపాలు వెలుగక దహన సంస్కారాలకు వచ్చినవారు ఇబ్బం దులు పడుతున్న దృష్ట్యా.. మంగళ వారం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఝాన్సీ దగ్గరుండి జిపి సిబ్బందితో ఎల్ఈడి విద్యు త్ దీపాలను బిగించారు. అలాగే వైకుం ఠధామం ఆవరణలో పిచ్చి మొక్కలను మల్టీపర్పస్ వర్కర్లతో శుభ్రం చేయించారు. ఈ పనుల ను మండల పంచాయతీ అధికారి అల్వాల మారుతి పర్యవేక్షించారు. అధికారులు స్పందించి లైట్లు బిగించడంతోపాటు పిచ్చి మొక్కలు తొలగించినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## లేడిస్ రెస్ట్‌హాల్ ఏర్పాటు చేయడం హర్షనీయం



**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 28 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయంలో మహిళా ఉద్యోగుల సౌకర్యార్థం క్రేచ్, లేడీస్ రెస్ట్ హాల్ ఏర్పాటు చేయడంపై మహిళా ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం జీఎం ఆఫీసులో పని చేస్తున్న మహిళ ఉద్యోగులు, వివిధ డిపార్ట్మెంట్ సెక్రటరీలందరూ కలిసి జీఎం బండి వెంకటయ్యను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ...కార్మికుల శ్రేయస్సు, సంక్షేమం కోసం కంపెనీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్స్ శిరీష, హిమవర్ష, అశ్వినీ, జీఎం పీఏ కృష్ణమూర్తి, జీఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ చిట్టంపల్లి మహేందర్, లేడీస్ రిప్రజెంటివ్ దివ్య, మేకల లక్ష్మీ, శ్రీలక్ష్మీ, సిరిచందన, మౌనిక, మెహరాజ్, శ్యామల, మాధవి, సమీర, ప్రియాంక, ఆముదాల కావ్య, జయ, స్వాతి, భాగ్యలక్ష్మీ, జమున, హరిక, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**మెట్ పల్లి, అక్టోబర్ 28(జనం సాక్షి)**మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతూబోద్ధిన్ పాషా జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యు ఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో కేక్ ఏర్పాటు చేసి పాషా తో కట్ చేయించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్,పొట్ట రేవంత్,ముద్దం ప్రశాంత్,మజ్జు, దాసం చందు,మద్దెల వసంత్,నిరేటి అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలకు ఆలయమే ఆ'ధారం'



**వేములవాడ(జనంసాక్షి):** విద్యుత్ సరఫరా చేసే హై టెన్షన్ విద్యుత్ తీగలకు అధికారుల నిర్లక్ష్యంతో ఆలయానికి కట్టిన దారమే ఆధారమైంది.ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయానికి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ దేవాలయం నిత్యం భక్తులతో రద్దీగా ఉంటుంది, ప్రతి సోమవారం రాజన్నను దర్శించుకున్న తర్వాత మంగళవారం రోజున వేలాది మంది భక్తులు బద్ది పోచమ్మకు బోనాలు సమర్పించి అమ్మ వారిని దర్శించుకోవడం ఆనవాయితీ. ఆలయం పై నుంచి వెళ్లే విద్యుత్ తీగలు వదులుగా ఉండడంతో తాడుతో కట్టి విద్యుత్ సరఫరాను చేస్తున్నారు. పొరపాటున తాడు తెగితే జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు అని భక్తులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు, ఆలయ అధికారులు స్పందించి విద్యుత్ తీగలకు మరమ్మత్తులు చేయాలని భక్తులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా

## హుజూరాబాద్‌లో పోలీసుల సైకిల్ ర్యాలీ



**హుజురాబాద్, అక్టోబర్ 28 (జనం సాక్షి) :**పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం హుజరాబాద్ సబ్ డివిజన్ పరిధిలో ఏసీపీ వాసంశెట్టి మాధవి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హుజురాబాద్ ఏసీపీ మాధవి పచ్చ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ ఆఫీసర్లు, సిబ్బంది హుజురాబాద్ కు చెందిన పలువురు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ హుజురాబాద్ పోలీస్ స్టేషన్ నుంచి మొదలుకొని రాజపల్లి మీదుగా తిరిగి హుజురాబాద్ పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీసీ మాధవి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తమ దైనందన జీవితంలో వ్యాయామం తప్పనిసరిగా చేయాలని అన్నారు. వ్యాయామంతో ఎటువంటి రుగ్మతలనైనా తగ్గించుకోవచ్చని అన్నారు. అలాగే ఈ నెల 30న మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నామని, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరై ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని విజ్ఞప్తి చేశారు. రక్త దానం చేయడం వల్ల పోలీసులకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ సీఐ కరుణాకర్, రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట సీఐ రామకృష్ణ, రూరల్ సీఐ, లక్ష్మీనారాయణ, హుజురాబాద్ ఎస్సైలు యూనస్ అహ్మద్ అలీ, సైదాపూర్ ఎస్సై తిరుపతి, పోలీసు సిబ్బంది తో పాటు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆపన్న హస్తం అందించిన ఆది

## ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్



**కథలాపూర్, అక్టోబర్ 28,(జనం సాక్షి)** కథలాపూర్ మండలం భూషణరావుపేట్ గ్రామానికి చెందిన తరి మనోహర్ అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియ జేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 3,00,000 లక్షల ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల విప్ అది శ్రీనివాస్ కి ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు వ్యక్తం చేస్తున్నారుముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారులి..

# అభివృద్ధి పేరుతో భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దు

### దర్గా-కోటిలింగాల అంశంపై స్పష్టత ఇవ్వాలి

### ప్రతాపరామకృష్ణ డిమాండ్



**వేములవాడ, అక్టోబర్ 28 (జనంసాక్షి):**ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడలో అభివృద్ధి పేరుతో జరుగు తున్న రీనోవేషన్ పనులు భక్తుల్లో ఆందోళన కలిగిస్తున్నాయని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత నాలుగు, ఐదు నెలలుగా దేవాలయం పనులు ఎప్పుడు మొదల వుతాయి, ఎప్పుడు పూర్తవుతాయి అనే అంశంలో స్పష్టత లేకుండా జరుగుతున్నాయి. దేవాదాయ శాఖ అధికారులు కూడా ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదు. అధికార పార్టీ మాత్రం తాము అభివృద్ధికి అడ్డుగా మారుతున్నామనే తప్పుడు ప్రచారం చేస్తోంది. కానీ మేము ఎట్టి పరిస్థితుల్లోనూ అభివృద్ధికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.గత పది, పదిహేను రోజులుగా పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్న ఆయన, "మేము వాటికి వ్యతిరేకం కాదు. అయితే కనీసం భక్తులకు రెండు నుంచి మూడు గంటలైనా దర్శనం కల్పించాలని మే 14న బంద్ సమయంలో అఖిలపక్ష కమిటీ తరపున ఇదే డిమాండ్ చేశామని గుర్తుచేశారు.కోటిలింగాలను తొలగించే ఆలోచన భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని అదే సమయంలో ఆలయంలో ఉన్న దర్గాను అలాగే ఉంచి, కోటిలింగాలను మాత్రమే తొలగిస్తే మతపరమైన ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం రెండు అంశాలపై సమాన నిర్ణయం తీసుకోవాలన్నారు. లేకుంటే కోట్లాది హిందువుల ఆత్మగౌరవం దెబ్బతింటుందని హెచ్చరించారు.దేవాదాయ శాఖ సెక్యులర్ శాఖనా ,లేక మతపరమైన శాఖలా అని ప్రశ్నించిన ప్రతాపరామకృష్ణ, పవర్ ప్రెజెంటేషన్ రోజున కూడా అధికారులు దర్గా అంశంపై స్పష్టత ఇవ్వలేదన్నారు. ఇది భక్తుల్లో అనుమానాలు కలిగిస్తుందని విమర్శించారు.
వేములవాడలో హిందూ, ముస్లిం వర్గాలు శతాబ్దాలుగా సామరస్యంగా జీవిస్తున్నప్పటికీ, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఆ సామరస్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ అంశంపై స్పందించాలని కోరారు.భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, రెండు వర్గాల మధ్య సమతౌల్యం ఉండేలా ప్రభుత్వం వ్యవహరించాలన్నారు. దేవాదాయ శాఖ ఒక వారం రోజుల్లో దర్గా అంశంపై స్పష్టత ఇవ్వాలి. లేకపోతే బీజేపీ భవిష్యత్ కార్యాచరణలో రాజీ ఉండదన్నారు. ఇది కేవలం బీజేపీ సమస్య కాదు, హిందూ సమాజ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం. అవసరమైతే మళ్లీ వేములవాడ బంద్ పిలుపునిస్తామని ప్రతాపరామకృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షులు. రాపెల్లి శ్రీధర్ , రేగుల మల్లికార్జున్, సంటి మహేష్, వివేక్ రెడ్డి, సాయి, బిల్లాకృష్ణ, మహంకాళి శ్రీనివాస్, రేగుల రాజ్ కుమార్, రేనీకిందిఅశోక్, కటకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కూచిపూడి నృత్యపోటీలలో

## పారమిత విద్యార్థులు ప్రతిభ



**కరీంనగర్, అక్టోబర్ 28 (జనంసాక్షి) :** ఇటీవల అంతర్జాతీయ కర్ణాటిక్ మ్యూజిక్ అండ్ డ్యాన్సర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కూచిపూడి నృత్య పోటీలలో పారామిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అవార్డులను కైవసం చేసుకున్నారని పాఠశాల ప్రధానో పాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. ఈ నృత్యపోటీలలో యస్.అక్షయ సాయి, యం.స్నేహారెడ్డి 10వ తరగతి, యన్.అద్వైత, యం.ప్రణవసాయి, హంసికా యాదవ్, సి.హెచ్.హనీష 8వ తరగతి, వి.సాకేత్, అశ్విక్ యాదవ్ 7వ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం , కాశీ విశ్వనాథ ఆలయం, అంతర్జాతీయ కర్ణాటిక్ మ్యూజిక్ అండ్ డ్యాన్సర్స్ అసోసియేషన్, నోబుల్ వరల్డ్ రికార్డ్ , భుప్లాస్ వరల్డ్ రికార్డులనుండి ప్రశంసా పత్రాలు, మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంత రావు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు రాము, నాగరాజు, నాట్యాచార్యులు వి.రంగా చార్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హరిపురం యూత్ అధ్యక్షుడుగా సంపత్ ఎన్నిక

ముత్తారం అక్టోబర్ 28(జనంసాక్షి) రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు ముత్తారం మండలం హరిపురం గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీని మంగళవారం నియామకం చేసినట్లుగా యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వినీత్ తెలిపారు. గ్రామ యూత్ అధ్యక్షుడుగా కూస సంపత్, ఉపాధ్యక్షులుగా ఎగుర్ల రాజు, ప్రధాన కార్యదర్శిగా అడ్డూరి శ్రీకాంత్ అధికారప్రతినిదిగా చెనవేన ప్రశాంత్ తోపాటు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు చెనవేన శ్రీనివాస్, చెనవేన సాయి కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుముల రాజేందర్ బోడ ప్రకాష్ రెడ్డి, యారరాజయ్య, ఎగుర్ల కుమార్, తోపాటు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం



**గంభీరావుపేట అక్టోబర్ 28 (జనం సాక్షి )** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని మంగళవారం రోజు ముచ్చర్ల తండాలో గుగులోత్ రాజు నాయక్ చెందిన పూరి గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. ఈ ఘటనలో దాదాపు రూ. 90 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. తండాలో మొత్తం కరెంట్ డబుల్ ఫేస్ వస్తుందని గతంలో హెల్పర్ కి చాలా సార్లు చెప్పిన ఏమాత్రం పట్టించుకో లేదని, కరెంటు ఎక్కువ వస్తుందని, ఏదైనా ప్రమాదం జరిగితే ఎలా అని చెప్పిన గాని రేపుమాపు అనుకుం టూ హెల్పర్ రాలేదు అని వారి కారణంగానే ఈరోజున నా గుడిసె కాలిపో యిందని బాధితులు లబోదిబో మంటున్నారు. సెస్ అధికారులు, ప్రభుత్వం తరఫున తనకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

### పంట రక్షించుకునేందుకు రక్షణ చర్యలు చేపట్టాలి



**ముత్తారం అక్టోబర్ 28(జనంసాక్షి)**తుపాన్ ప్రభావతో రాబోయే రెండు రోజులలో మండలంలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి అని ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని,వరి పంటను రక్షించు కునేందుకు రక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అనూష అన్నారు. ముత్తారం మండల రైతులు ఎలాంటి పరిస్థితి లలో కూడా వరి పంట కోతలు చేపట్టవద్దని మంగళవారం ఆమెకు ఒక ప్రకటనలో తెలిపారు.అంతేకాకుండా వరి పంట కోసిన ధ్యానం ఉంటే ఎట్టి పరిస్థితిలో కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావద్దని తెలిపారు. భారీ వర్షాల వలన ధాన్యాన్ని తడవకుండా ఉండేందుకు ముందస్తుగా చర్యలు తీసుకోవాలని రైతులు పంట పొలాలలో ఉన్న వర్షపు నీటిని ఎప్పటికప్పుడు బయటికి తీసివేయాలని రైతులకు ఆమె సూచించారు.

# ఆర్కే డిగ్రీ కళాశాలలో హరితాన్ హక్తాన్ 2025 కార్యక్రమ నిర్వహణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (జనం సాక్షి)**
తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో ఆర్కే డిగ్రీ కళాశాలలో హరితాన్ హాక్తాన్ 2025 టి జి ఎన్ జి సి వారు నిర్వహిస్తున్నటువంటి ఇ- వెస్ట్ మేనేజ్మెంట్ అనే ప్రోగ్రాం లో భాగంగా హరితాన్ హాక్తాన్ 2025 ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఈనెల 30న నిర్వహించడం జరుగుతుందని, కావున కామారెడ్డి జిల్లాలోని వివిధ డిగ్రీ అండ్ పీజీ మరియు ప్రొఫెషనల్ కళాశాలకు సంబంధించిన విద్యార్థులు ఈనెల 30, 2025 ఉదయం 10 గంటలకు నిజాంసాగర్ రోడ్ లోని ఆర్కే కాలేజ్ లో హాజరు కాగలరని దీనిలో హాజరయ్యే విద్యార్థులు గుర్తింపు కార్డులు, ఆధార్ కార్డు, కాపీ మరియు కాన్సెప్ట్ నోట్ ఆఫ్ ఇ-వెస్ట్ మేనేజ్మెంట్ తీసికొని రాగలరని మరియు దీనిలో పాల్గొనే విద్యార్థులకు సర్టిఫికేట్, గెలుపొందిన వారికి ప్రతి మొదటి బహుమతి 5000, రెండవ బహుమతి 3000 మరియు మూడవ బహుమతి 1000 ఉంటుందని కళాశాల సీఈవో కరస్పాండెంట్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యార్థులందరూ ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పనికి రాని ఎలక్ట్రానిక్ వస్తువులును ఏవిధంగా నిర్వహించాలో వివిధ ఐడియా లతో రావాలని, ఉత్తమ ప్రతిభ కనబరచాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు నవీన్ కుమార్, 913367 6706, గోవర్ధన్ రెడ్డి, 9494560702 లను సంప్రదించాలని తెలిపారు.





## నూతన ఎంపీడీవోగా బీ.ఆర్. అభినవ్ చందర్

**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 28 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నూతన ఎంపీడీవోగా బందాల్ రమేష్ అభినవ్ చందర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొట్టమొదటిసారిగా ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందని తెలిపారు. సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. మండల అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రతీ ఒక్కరు తమ విధిగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

## నిబంధనలు ఉల్లంఘించిన ధాబా యజమానికి జరిమానా

**నిజాంసాగర్ అక్టోబర్ 28 (జనంసాక్షి)**
పోలీసు నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా ధాబాలో మద్యం సిట్టింగ్ నిర్వహిస్తున్న వ్యక్తికి జరిమానా విధించినట్లు నిజాంసాగర్ ఎస్ ఐ శివకుమార్ తెలిపారు. వివరాల ప్రకారం మండలంలోని మాగి గ్రామ సమీపంలో గల బేడీల మైసమ్మ ధాబా యజమాని చింతకింది శేఖర్ తన దాబాలో ఏదేచ్ఛగా నిబంధనలు పాటించకుండా మద్యం సెట్టింగు నిర్వహిస్తుండడంతో 10-08-2025 నాడు దాబాపై రైడ్ చేసి కేసు నమోదు చేశారు. ఇదే వ్యక్తికి 06-02-2025 రోజున ఎలాంటి నేరాలు పాల్పలకుండా పోలీసులు బైండోవర్ చేశారు. కానీ శేఖర్ నిబంధనలను ఉల్లంఘించి వేయచ్చగా మద్యం సెట్టింగులు నిర్వహించాడు. శేఖర్ పై బైండోవర్ ఉల్లంఘన కేసు నమోదు చేసి నిజాంసాగర్ తాసిల్దార్ బిక్షపతి కి రిపోర్ట్ చేయగా దాబా యజమాని అయినా చింతకింది శేఖర్ కు 50 వేల జరిమానా విధించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్ట రీతిగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## మోంథా తుఫాన్ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి తహసిల్దార్ పుష్పలత

**రుద్రంగి అక్టోబర్ 28 (జనంసాక్షి)**



మోంథా తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలనితహసిల్దార్ పుష్పలత సూచించారు. రానున్న రెండు రోజులపాటు తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు ఉన్నందున రైతులు జాగ్రత్త పాటించాలన్నారు. వాతావరణ కేంద్ర సూచనల మేరకు రెండు రోజులలో భారీ వర్షాల నేపథ్యంలో వరి కోయని రైతులు వరి కోతలను వాయిదా వేసుకోవాలన్నారు.వరి కోతలు కోసిన వారు కొనుగోలు కేంద్రాలలో వరికుప్పలు తడవకుండా,రంగు మారకుండా కుప్పలపైన, క్రింద టార్పాలిన్ కవర్లు కప్పలన్నారు.చుట్టూ నీరు నిలవకుండా కందకాలుగాని, దాన్యపు తాళ్ళు (ఉనుక ) కుప్పల చుట్టూ ఉంచుకోవాలని,పల్లపు ప్రాంతాలలో గల ధాన్యపు కుప్పల ను ఎత్తుప్రాంతాలకు తరలించుకోవాలి అన్నారు.తుఫాను ప్రభావం ముగిసే వరకు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## రామ్ చరణ్ వైద్య ఖర్చులకోసం 50వేల ఆర్థిక సాయం చేసిన జయప్రకాశ్ రెడ్డి..

### జయప్రకాశ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు..

**చిగురుమామిడి అక్టోబర్28(జనంసాక్షి):**
ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో ఖరీదైన వైద్యం పొందుతున్న బాలుడి వైద్య ఖర్చులకోసం 50వేల రూపాయలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు అదే గ్రామానికి చెందిన ముప్పిడి జయప్రకాశ్ రెడ్డి.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరు గ్రామానికి చెందిన పెసరి రామ్ చరణ్ ఇటీవల ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు మరో వాహనం వచ్చి బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో రామ్ చరణ్ కాలుకు తీవ్ర గాయమై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.పేదరికంలో ఉన్న కుటుంబ సభ్యులు వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా ముప్పిడి జయప్రకాశ్ రెడ్డి 50వేల నగదును అందజేసి ఆపదలో అండగా నిలిచారు.గ్రామస్తులతోపాటు మరి కొంతమంది 61వెయ్యిల రూపాయలను అందజేయగా అట్టి డబ్బును వారి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు పెసరి హరీష్,బరిగెల సదానందం తెలిపారు.ఇంకా ఎవరైనా తోచిన సహాయం చేయాలనుకుంటే ముందుకు రావాలని గ్రామస్తులు కోరారు.ఆర్థిక సాయం అందజేసి పెద్దమనుసును చాటుకున్న ముప్పిడి జయప్రకాష్ రెడ్డికి,విరాళాలు అందజేసిన సభ్యులకు గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నవంబర్ 1న హైదరాబాదులో ర్యాలీని విజయవంతం చేయండి

**సుల్తానాబాద్,అక్టోబర్ 28(జనంసాక్షి) :**
ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి ( సీజేఐ ) దాడిని ఖండిస్తూ నవంబర్ 1 తేదీన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాదులో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ర్యాలీకి మండలం నుండి ప్రతి గ్రామాలలో మాదిగ సోదరీ సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సుల్తానాబాద్ మండల ఇన్చార్జి మడిపల్లి దశరథం పిలుపునిచ్చారు.

## బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ



**సుల్తానాబాద్,అక్టోబర్ 28(జనంసాక్షి) :**
బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 1వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ విశాల మహాధర్నా కార్యక్రమం నిర్వహించనున్నరు.ధర్నా సంబందించిన పోస్టర్ ను మంగళవారం సుల్తానాబాద్ డా,బిఆర్ అంబేద్కర్ విగ్రహంవద్ద బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ బిసిల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయడంలో కాంగ్రెస్,బీజేపీ,పార్టీలు అన్యాయం చేస్తున్నయని అన్నారు. అగ్రకుల నాయకత్వం అధికారంలో ఉన్న ప్రభుత్వాలు బిసిలపై కపటప్రేమ చూపుతూ మోసపూరిత జీవోలను తెస్తు మభ్యపెడుతున్నాయని అన్నారు. తెలంగాణలో బిసిలకు వెంటనే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర రాజధానిలో విశాల మహాధర్నా నిర్వహిస్తున్నమని, బహుజన వాదులు బిసిసంఘాల నాయకులు అందరూ భారీగా తరలి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు గొట్టే రాజు,పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య,ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్ ,సీనియర్ నాయకుడు పొగుల ఆనంద్,అసెంబ్లీ మహిళా కన్వీనర్ కల్వల శోభ,సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు బోయిని రంజిత్,పట్టణ అధ్యక్షుడు మాతంగి శంకర్,పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారద,బొంకురి రమేష్ పాల్గొన్నారు.

## మాజీఎంపిటిసి తిరుపతిని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు..

**చిగురుమామిడి,అక్టోబర్ 28 (జనంసాక్షి):**
మండలంలోని సుందరగిరి మాజీఎంపిటిసి మేడబోయిన తిరుపతికి ఇటీవల ప్రమాదవశాత్తు పొలం వద్ద పనులు చేస్తుండగా కుడికాలు ఫ్యాక్చర్ అయింది.ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన వారిని చిగురుమామిడి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య,మాజీ రైతుబంధు అధ్యక్షులు పెనుకుల తిరుపతి, మండల బీసీ సెల్ అధ్యక్షులు అనుమండ్ల సత్యనారాయణ బిఆర్ఎస్ నాయకులు కర్నాల శ్రీనివాస్ లు పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను వారిని అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఇంటి వద్ద రెస్టు తీసుకుని,త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని వారు ఆకాంక్షించారు.

